**రాహువు-కేతువుల సంచారం** : ఈ ఏడాదంతా మీనంలో రాహువు, కన్యలో కేతువు సంచరిస్తారు. ఫలితాలు మిశ్రమంగా ఉంటాయి.

**పుష్కర నిర్ణయం**: శ్రీ క్రోధి నామ సంవత్సరం చైత్ర కృష్ణ అష్టమి బుధవారం తేదీ 1/5/2024 పగలు 12.56 గంటలకు దేవగురువు బృహస్పతి వృషభ రాశిలోకి ప్రవేశంతో నర్మదా నది పుష్కరాలు ప్రారంభం. మే 1వ తేదీ నుంచి 12 వరకు పన్నెండు రోజులు పుష్కరాలు కొనసాగుతాయి. పితృ తర్పణాలకు, శ్రాద్ధ విధులకు, స్నాన, దానధర్మాలకు పుష్కరాలు శ్రేష్ఠం.

**వాస్తు కర్తరీలు**: శ్రీ క్రోధి నామ సంవత్సరం చైత్ర కృష్ణ ఏకాదశి  తేదీ 4-05-2024 నుంచి వైశాఖ కృష్ణ పంచమి మంగళవారం తేదీ 28-05-2024 వరకు వాస్తు కర్తరీలు ఉన్నాయి.

**ఈ సంవత్సరం భారతదేశంలో కనిపించే గ్రహణాలు ఏమీ లేవు.**

### రోహిణి కార్తె:

శ్రీ క్రోధి నామ సంవత్సరం వైశాఖ కృష్ణ పాడ్యమి శుక్రవారం తేదీ 24-5-2024 రాత్రి 3-16 గంటలకు జ్యేష్ఠ నక్షత్రం 3వ పాదం వృశ్చిక రాశి ప్రయుక్త మీన లగ్నంలో రోహిణి కార్తె ప్రారంభం అవుతున్నది.

### ఫలం: పురు- నపుంసక యోగం:

సామాన్యవర్షం, సూర్య-సూర్య యోగం: వాయువుతో కూడిన వర్షాలు. మీన లగ్నం: వర్ష యోగం, వాయునాడి: వాయువుతో కూడిన వర్షాలు కురుస్తాయి.

### మృగశిర కార్తె:

శ్రీ క్రోధి నామ సంవత్సరం జ్యేష్ఠ శుక్ల పాడ్యమి శుక్రవారం తేదీ 7-6-2024 రా 1-05 గంటలకు ఆరుద్ర 1వ పాదం మిథున రాశి ప్రయుక్త మీన లగ్నంలో మృగశిర కార్తె ప్రవేశం.

### ఫలం : పురుష-స్త్రీ యోగం:

సువృష్టి, చంద్ర-చంద్ర యోగం: సామాన్య వర్షం, మీన లగ్నం: సువృష్టి, సౌమ్యనాడి: అనుకూల వర్షములు.

### ఆరుద్ర కార్తె:

శ్రీ క్రోధి నామ సంవత్సర జ్యేష్ఠ శుక్ల చతుర్దశి శుక్రవారం తేదీ 21-06-2024 రా 12-05 గంటలకు మూల నక్షత్రం 1వ పాదం ధనుస్సు రాశి ప్రయుక్త మీన లగ్నంలో ఆరుద్ర కార్తె ప్రవేశం.

### ఫలం:

స్త్రీ-పురుష యోగం: వర్షం, చంద్ర-సూర్య యోగం: సువృష్టి, మీన లగ్నం: సకాల వర్షం, దహన నాడి: అక్కడక్కడా ఎండలతో కూడిన వానలు







